# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ సోమవారం | 9 జూన్ 2025 | ■ 05 పేజీలు




కార్యకర్తలతో డాన్స్ చేస్తున్న వివేక్ తనయుడు పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణ

రాష్ట్ర ప్రభుత్వం రెండో విడుత మంత్రివర్గ విస్తరణలో మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వివేక్‌కు చోటు కల్పించింది. ఈ మేరకు గడ్డం వివేకానంద ఆదివారం రాజ్‌భవన్‌లో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ వివేక్ వెంకటస్వామితో ప్రమాణం చేయించారు. రెండో విడుతలో మొత్తం ము గ్గురు కొత్తగా మంత్రివర్గంలో చేరగా మాల సామాజిక వర్గంలో వివేక్ వెంకటస్వామిని పదవి వరించింది. దీంతో ఇంతకాలం జిల్లాకు మంత్రి పదవి లభిస్తుందా...? లేదా..? అన్న మీమాంసకు తెరపడింది. 2023 నవంబరు 30న రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో జిల్లాలోని మూడు నియోజకవర్గాల నుంచి బరిలో దిగిన గడ్డం వివేక్ వెంకటస్వామి (చెన్నూరు), కొక్కిరాల ప్రేంసాగర్‌రావు (మంచిర్యాల), గడ్డం వినోద్ (బెల్లంపల్లి)లు భారీ మెజార్టీతో ప్రత్యర్థులపై గెలుపొం దారు. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన నాటి నుంచే జి ల్లాకు మంత్రి పదవి లభిస్తుందనే చర్చ జోరుగా సాగింది. అయితే ఏడాదిన్నర అనంతరం ఎట్టకేలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణ చేపట్టడంతో జిల్లాకు చోటు లభించినట్లయింది.




వివరాలు లోపలి పేజీల్లో


# వివేక్ అనే నేను

## రాష్ట్ర మంత్రిగా తొలిసారి ప్రమాణ స్వీకారం



■ మంత్రిగా వివేక్ వెంకటస్వామి ప్రమాణ స్వీకారం ■ పదవీ బాధ్యతలు స్వీకరించిన చెన్నూరు ఎమ్మెల్యే ■ విద్యాశాఖ మంత్రిగా వివేక్.? ■ నేడో, రేపో శాఖల ప్రకటన

■ మాల సామాజిక వర్గంలో వరించిన పదవి ■ చెన్నూర్ నియోజకవర్గం నుంచి నాలుగో మంత్రి ■ మచ్చలేని నాయకుడిగా వివేక్ వెంకటస్వామికి పేరు

■ మంత్రి పదవి రావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో సంబురాలు ■ చెన్నూరుకు మరోసారి కలిసొచ్చిన అవకాశం ■ ఉమ్మడి జిల్లా పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం

■ తిరుమలలో మొక్కులు చెల్లించుకున్న అభిమానులు ■ మంత్రి వివేక్ వెంకటస్వామి ఇంటి దగ్గర సందడి ■ కార్యకర్తలతో డాన్స్ చేసిన వివేక్ తనయుడు ఎంపీ వంశీ కృష్ణ

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

అమాత్యయోగం కాకా కుటుంబాన్ని వరించింది. చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదివారం మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. గడ్డం వెంకటస్వామి ఇంట్లో మూడో మంత్రి పదవి.. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను మంత్రి పదవి వరించటం కూడా మూడోదే. ఉమ్మడి జిల్లా నుంచి పట్టుబట్టి మంత్రి పదవి సాధించడంలో సఫలీకృతమయ్యారు. ఉమ్మడి జిల్లాను అభివృద్ధి, సంక్షేమంలో మరింత ముందుకు తీసుకెళ్తారని జిల్లా వాసులు భావిస్తున్నారు. కాంగ్రెస్ దివంగత నేత గడ్డం వెంకటస్వామి అంటే అందరికీ కాకాగా సుపరిచితులు. మూడుసార్లు ఎమ్మెల్యేగా, ఏడుసార్లు ఎంపీగా, అందులోనూ మూడుసార్లు కేంద్రమంత్రిగా పనిచేసిన అనుభవం ఆయనది. అందుకే ఆయన బతికి ఉన్నప్పుడు కాకా అంటే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటే కాకా అన్నట్లు నడిచేది. ఆ క్రమంలోనే ఆయన పెద్దకుమారుడు వినోద్ వైఎస్ఆర్ కేబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. కాకా దివంగతులైన తర్వాత ఆ కుటుంబంలో రాజకీయ ప్రాధాన్యం కొంత తగ్గిందనే భావన ఉంది. కానీ ఇప్పుడు మళ్లీ అదే కుటుంబంలో మునుపటిలా రాజకీయ సందడికి ప్రాధాన్యం ఏర్పడింది. కేంద్రమంత్రిగా తండ్రి వెంకటస్వామి, వైఎస్సార్ కేబినెట్‌లో రాష్ట్ర మంత్రిగా అన్న వినోద్ రాజకీయ ప్రభ వెలిగితే, దానికి భిన్నంగా వివేక్ నడిపిన రాజకీయ చతురతతో ఇపుడు ఔరా? అనిపించేలా చేస్తోంది. శాసనసభ ఎన్నికల్లో బీజేపీని వీడి కాంగ్రెస్‌లో చేరడంతో పాటు ఎమ్మెల్యేగా విజయం సాధిం చా రు. లోక్‌సభ ఎన్నికల్లో తన తనయుడు వంశీకృష్ణను పెద్దపల్లి ఎంపీగా గెలిపించుకోవ టంలో సఫలీకృతుడయ్యారు. వివేక్ తనపట్టు నెరవేర్చు కునేలా తాజాగా మంత్రిపదవి పొందటం రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది.

## పీఎస్సార్‌ను కలిసిన మీనాక్షి నటరాజన్



(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

మంత్రి పదవి ఆశించి భంగపడిన మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావును ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఏఐసీసీ రాష్ట్ర ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌లు కలిశారు. ప్రేంసాగర్ రావుకు కాకుండా చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి ఇవ్వడంతో వారిద్దరూ ఆయనను కలిసి బుజ్జగింపు యత్నాలు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. కాగా, మొదటి నుంచి పార్టీని ఉమ్మడి జిల్లాలో కాపాడు కుంటూ వచ్చిన ప్రేంసాగర్ రావుకు మంత్రి పదవి వస్తుందనే అంతా భావించారు. తీరా రాకపోవడంతో ఆయన వర్గీయుల్లో నైరాశ్యం నెలకొంది.

## పొచ్చెరకు 'మైలారపు' పార్థివ దేహం



■ ఆదివారం రాత్రి స్వగ్రామానికి పార్థివ దేహం

■ 200ల మంది ఎస్కార్ట్‌తో మృత దేహం తరలింపు

■ అడెల్లును చూసి కన్నీటి పర్యంతమైన గ్రామస్తులు

■ 30 ఏళ్ల తర్వాత శవంగా ఇంటికి..

■ పార్థివదేహంపై ఎరువు వస్త్రం కప్పి భాస్కర్ అమర్ రహే అంటూ గ్రామస్తుల నినాదాలు ■ నేడు స్వగ్రామంలో అంత్యక్రియలు..




# అలుపెరగని బాటసారి.. అమాత్యుడిగా వివేక్ వెంకటస్వామి

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

రాష్ట్ర ప్రభుత్వం రెండో విడుత మంత్రివర్గ విస్తరణలో మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వివేక్‌కు చోటు కల్పించింది. ఈ మేరకు గడ్డం వివేకానంద ఆదివారం రాజ్‌భవన్‌లో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ వివేక్ వెంకటస్వామితో ప్రమాణం చేయించారు. రెండో విడుతలో మొత్తం ము గ్గురు కొత్తగా మంత్రివర్గంలో చేరగా మాల సామాజిక వర్గంలో వివేక్ వెంకటస్వామిని పదవి వరించింది. దీంతో ఇంత కాలం జిల్లాకు మంత్రి పదవి లభిస్తుందా...? లేదా..? అన్న మీమాంసకు తెరపడింది. 2023 నవంబరు 30న రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో జిల్లాలోని మూడు నియోజకవర్గాల నుంచి బరి లో దిగిన గడ్డం వివేక్ వెంకటస్వామి (చెన్నూరు), కొక్కిరాల ప్రేంసాగర్‌రావు (మంచిర్యాల), గడ్డం వినోద్ (బెల్లంపల్లి)లు భారీ మెజార్టీతో ప్రత్యర్థులపై గెలుపొం దారు. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన నాటి నుంచే జి ల్లాకు మంత్రి పదవి లభిస్తుందనే చర్చ జోరుగా సాగింది. అయితే ఏడాదిన్నర అనంతరం ఎట్టకేలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణ చేపట్టడంతో జి ల్లాకు చోటు లభించినట్లయింది.

అమాత్యయోగం కాకా కుటుంబాన్ని వరించింది. చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదివారం మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. గడ్డం వెంకటస్వామి ఇంట్లో మూడో మంత్రి పదవి.. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను మంత్రి పదవి వరించటం కూడా మూడోదే. ఉమ్మడి జిల్లా నుంచి పట్టుబట్టి మంత్రి పదవి సాధించడంలో సఫలీకృతమయ్యారు. ఉమ్మడి జిల్లాను అభివృద్ధి, సంక్షేమంలో మరింత ముందుకు తీసుకెళ్తారని జిల్లా వాసులు భావిస్తున్నారు. కాంగ్రెస్ దివంగత నేత గడ్డం వెంకటస్వామి అంటే అందరికీ కాకాగా సుపరిచితులు. మూడు సార్లు ఎమ్మెల్యేగా, ఏడుసార్లు ఎంపీగా, అందులోనూ మూడుసార్లు కేంద్రమంత్రిగా పనిచేసిన అనుభవం ఆయనది. అందుకే ఆయన బతికి ఉన్నప్పుడు కాకా అంటే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటే కాకా అన్నట్లు నడిచేది. ఆ క్రమంలోనే ఆయన పెద్దకుమారుడు (ప్రస్తుత బెల్లంపల్లి ఎమ్మెల్యే) వినోద్ వైఎస్ఆర్ కేబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. కాకా దివంగతులైన తర్వాత ఆ కుటుంబంలో రాజకీయ ప్రాధాన్యం కొంత తగ్గిందనే భావన ఉంది. కానీ




ఇప్పుడు మళ్లీ అదే కుటుంబంలో మునుపటిలా రాజకీయ సందడికి ప్రాధాన్యం ఏర్పడింది. కేంద్రమంత్రిగా తండ్రి వెంకటస్వామి, వైఎస్సార్ కేబినెట్‌లో రాష్ట్రమంత్రిగా అన్న వినోద్ రాజకీయ ప్రభ వెలిగితే, దానికి భిన్నంగా వివేక్ నడిపిన రాజకీయ చతురతతో ఇపుడు ఔరా? అనిపించేలా చేస్తోంది. శాసనసభ ఎన్నికల ముందు చివరి నిమిషంలో భాజపాను వీడి కాంగ్రెస్‌లో చేరడంతో పాటు కోరుకున్న చెన్నూరు నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. లోకసభ ఎన్నికల్లో తన తనయుడు వంశీకృష్ణను పెద్దపల్లి ఎంపీగా గెలిపించుకోవటంలో సఫలీకృతుడయ్యారు. వివేక్ తనపట్టు నెరవేర్చుకునేలా తాజాగా రేవంత్ రెడ్డి జట్టులో మంత్రి పదవి పొందటం రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది

## వివేక్ రాజకీయ నేపథ్యం...

తన తండ్రి, కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకట స్వామి (కాకా) వారసుడుగా గడ్డం వివేక్ తొలిసారిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ తరుపున 2009 లో పెద్దపల్లి లోక్‌సభ స్థానం నుంచి ఎంపీగా గెలుపొం దారు. 2009 నుంచి 2014 మధ్యకాలంలో పార్లమెంట్ సభ్యుడిగా ప్రాతినిథ్యం వహించారు. అనంతరం తెలం గాణ ప్రత్యేక రాష్ట్రం కోసం కాంగ్రెస్‌ను వీడి టీఆర్ఎస్ లో చేరారు. టీఆర్ఎస్ తరుపున 2014లో పెద్దపల్లి పా ర్లమెంట్ స్థానం నుంచి బరిలో నిలవాలన్న ఆయన ఆకాంక్షకు పార్టీ అధిష్టానం చెక్ పెట్టింది. వివేక్‌ను కా దని, బాల్క సుమన్‌కు ఎంపీ టికెట్ ఇచ్చింది. దీంతో తిరిగి 2014లో కాంగ్రెస్‌లో చేరిన వివేక్, పార్టీ టికెట్‌పై పార్లమెంట్ బరిలో నిలిచారు. ఆ ఎన్నికల్లో ఓటమిపా లైన వివేక్ అనంతరం వ్యక్తిగత కారణాల వల్ల కాంగ్రెస్‌ను వీడి తిరిగి 2016లో బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం 2017లో హైద్రాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్య క్షుడిగా ఎన్నికయ్యారు. ఆ తరువాత టీఆర్ఎస్‌ను వీడిన వివేక్ 2019లో బీజేపీలో చేరారు. 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు నవంబరు 21న బీజేపీని వీడి తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ పై చెన్నూరు నియోజకవర్గం నుంచి బరిలో దిగి విజయం సాధించారు. ఆ తరువాత పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంటు స్థానం నుంచి తన కుమారుడు గడ్డం వంశీకృష్ణను బరిలో దింపి ఎంపీగా గెలవడంలో ప్రధాన పాత్ర పోషించారు. వివేకానంద సోదరుడు గడ్డం వినోద్ ప్రస్తుతం బెల్లంపల్లి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు.

## నెరవేరిన కల...

పెద్దపల్లి ఎంపీగా 2009లో విజయం సాధించిన వివేక్ ను కేంద్ర మంత్రి పదవి వరిస్తుందనే ప్రచారం జరిగింది. ఆయనకంటే సీనియర్ నేతలు ఉండటంతో పదవి చేజారింది. తర్వాత దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని తెరాస నేత కేసీఆర్ ప్రకటించటంతో 2013లో వివేక్ ఆ పార్టీలో చేరారు. అతర్వాత రాజకీయ పరిణామాలు మారాయని భావించిన ఆయన 2014 ఎన్నికల ముందు తెరాసను వీడి తిరిగి కాంగ్రెస్లో చేరారు. చెన్నూరు నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి చెందారు. మళ్లీ 2016లో తెరాసలో చేరినప్పటికీ 2019లో ఆ పార్టీ ఎంపీ టికెట్ ఇవ్వలేదు. తీవ్ర మనస్తాపానికి గురైన ఆయన తెరాసను వీడి భాజపాలో చేరారు. కానీ ఆ దఫా ఎన్నికల్లో పోటీ చేయలేదు. భాజపా పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా 2024లో వివేకక్కు టికెట్ ఖాయమని ప్రచారం జరిగినా ఆయన అనూహ్యంగా 2023లో కాంగ్రెస్ గూటికి చేరారు. చెన్నూరు నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. మంత్రి పదవి ఆయన సొంతమైంది.

## చెన్నూరు నుంచి మూడో మంత్రి...

తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ తొలి మంత్రి వర్గంలో జోగు రామన్న, ఇంద్రకరణ్ రెడ్డిలను మంత్రి పదవులు వరించాయి. తొలుత జోగు రామన్న ఒక్కరే మంత్రిగా ఉన్నప్పటికీ ఆ ఎన్నికల్లో బీఎస్పీ నుంచి గెలిచిన ఇంద్రకరణ్ రెడ్డి భారాసలో చేరారు. తర్వాత కేసీఆర్ మంత్రి పదవి ఇచ్చారు. తర్వాత కేసీఆర్ రెండోసారి కేబినెట్‌లో మంత్రి పదవి ఇంద్రకరణ్ రెడ్డి ఒక్కరికే పరిమితమైంది. ఇప్పుడు వివేక్ మూడోసారి మంత్రి పదవి దక్కింది. సొంతపార్టీ కాంగ్రెస్ నుంచి ప్రేమాగర్రావు నుంచి గట్టిపోటీ ఎదురైంది. ఓ దశలో సోదరుడు వినోద్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పేర్లూ వినిపించాయి. వినోద్, వివేక్ లకు రాజకీయ అనుభవం ఉన్నా ఎమ్మెల్యేలుగా విజయం సాధించిన తొలిసారే మంత్రులు కావడం విశేషం.

## కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు...

చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్వెంకటస్వామికి మంత్రి పదవి రావడంతో చెన్నూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. చెన్నూర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిని కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చింతల శ్రీనివాస్ పాల్గొన్నారు. భీమారంలోని జాతీయ రహదారిపై టపాసులు కాల్చారు. దండేపల్లిలో నాయకులు సంబరాలు జరుపుకున్నారు.





## గవర్నర్‌తో కేబినెట్

కొత్త మంత్రుల ప్రమాణస్వీకారం అనంతరం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు వివేక్ వెంకటస్వామి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్

### కాకా అడుగు జాడల్లోనే..

15 ఏళ్ల పొలిటికల్ జర్నీ తర్వాత తనకు మంత్రి పదవి వచ్చిందన్నారు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకస్వామి. మంత్రి పదవి వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి తనకు ఫోన్ చేసి చెప్పారన్నారు. ఏ శాఖ ఇచ్చినా న్యాయం చేస్తానని చెప్పారు. తెలంగాణ సాధనలో ఎంతో కీలక పాత్ర పోషించానని చెప్పారు. కాకాస్ఫూర్తితోనే రాజకీయాల్లోకి వచ్చానన చెప్పారు. బీఆర్ఎస్ నిరంకుశ పాలనపై ఎంతో పోరాడానన్నారు. ప్రజాపాలనలో అన్ని వర్గాలకు చోటు దక్కుతుందన్నారు వివేక్. కాకా అడుగు జాడల్లోనే పేద ప్రజలకు సేవ చేస్తున్నానని చెప్పారు వివేక్. తెలంగాణ ఉద్యమంలో ఎన్నో నిర్భందాలు అనుభవించానన్నారు. ఉద్యమ సమయంలో తన వ్యాపారాలను దెబ్బకొట్టాలని చూశారని చెప్పారు. అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజా సేవ కొనసాగించానన్నారు వివేక్.

### మంత్రి వివేక్ ఇంటి దగ్గర సందడి..

### దుమ్మురేపిన ఎంపీ వంశీ కృష్ణ డాన్స్

చెన్నూరు ఎమ్మెల్యే మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న వివేక్ వెంకటస్వామి ఇంటి దగ్గర పండుగ వాతావరణం నెలకొంది. చెన్నూరు, పెద్దపల్లి అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి వేల సంఖ్యలో కార్యకర్తలు తరలివచ్చారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న వివేక్ వెంకటస్వామికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇంటి దగ్గర బాణాసంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు. కార్యకర్తలు, నేతలతో కలిసి డాన్స్ చేశారు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ. మంచిర్యాల, పెద్దపల్లి, చెన్నూరులో కూడా కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. జైపూర్ మండల కేంద్రంలో బాణా సంచాలు కాల్చి సంబురాలు జరుపుకున్నారు కాంగ్రెస్ శ్రేణులు. మచ్చ లేని నాయకుడు, పేద ప్రజల బడుగు బలహీన వర్గాల కోసం పని చేసే నాయకుడు వివేక్ వెంకటస్వామి అని ఎమ్మెల్యే సేవలను కొనియాడారు నాయకులు. వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి రాకుండా ఎంతో మంది అడ్డుకున్నా ఆయన చేసిన సేవలను గుర్తించి అధిష్టానం మంత్రి పదవి ఇచ్చిందన్నారు.

తెలంగాణ మంత్రివర్గంలో ముగ్గురు ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ చోటు దక్కించుకున్నారు. జూన్ 8న రాజ్ భవన్‌లో మధ్యాహ్నం 12:19 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అలాగే డిప్యూటీ స్పీకర్‌గా రామచంద్రు నాయక్ కూడా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

### తిరుమలలో మొక్కులు చెల్లించుకున్న

### వివేక్ వెంకటస్వామి అభిమానులు

తెలంగాణ రాష్ట్ర మంత్రిగా చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు తిరుమల అలిపిరి పాదాల మంటపం దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి రావడంతో ఆయన అభిమానులు తిరుమల వెంకన్నకు మొక్కులు చెల్లించుకున్నారు. 101 కొబ్బరికాయలు కొట్టి దళిత సంఘాల నేతలు, అభిమానులు పూజలు చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి అభిమానులు స్వీట్స్ పంచుకున్నారు. వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో వివేక్ వెంకటస్వామి మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆయన అభిమానులు ఆకాంక్షించారు. నిరంతరం పేద, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి వివేక్ వెంకట స్వామి కృషి చేశారని తెలిపారు. దళిత సంఘాల





నేతలు మల్లారపు మధు, నాగేంద్ర, బాబురావు, శ్రీనివాస రావు, బాలకృష్ణ, హరిబాబు తదితరులు తిరుమలలో మొక్కులు చెల్లించుకున్నారు.

ఇదిలా ఉండగా.. వివేక్ వెంకటస్వామికి మంత్రి వర్గంలో సముచిత స్థానం కల్పించినందుకు మాల విద్యార్థి సంఘాల నాయకులు స్వాగతించారు. ఈ మేరకు మాల విద్యార్థి నాయకుడు నామ సైదులు ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివేక్ వెంకటస్వామికి మంత్రి వర్గంలో చోటు కల్పించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మాలలకు రానున్న రోజుల్లో కార్పొరేషన్ పదవులు ఇవ్వాలని వారు కోరారు.

### చెన్నూరు,పెద్దపల్లిలో సంబరాలు..

చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి ఖరారు కావడంతో మంచిర్యాల జిల్లా,పెద్దపల్లి, చెన్నూరులో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. జైపూర్ మండల కేంద్రంలో బాణా సంచాలు కాల్చి సంబురాలు జరుపుకున్నారు కాంగ్రెస్ శ్రేణులు. మచ్చ లేని నాయకుడు, పేద ప్రజల బడుగు బలహీన వర్గాల కోసం పని చేసే నాయకుడు వివేక్ వెంకటస్వామి అని ఎమ్మెల్యే సేవలను కొనియాడారు నాయకులు. వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి రాకుండా ఎంతో మంది అడ్డుకున్నా ఆయన చేసిన సేవలను గుర్తించి అధిష్టానం మంత్రి పదవి ఇచ్చిందన్నారు.



- మంత్రిగా వివేక్ వెంకటస్వామి ప్రమాణ స్వీకారం..
- పదవీ బాధ్యతలు స్వీకరించిన చెన్నూరు ఎమ్మెల్యే
- మాల సామాజిక వర్గంలో వరించిన పదవి
- చెన్నూర్ నియోజకవర్గం నుంచి నాలుగో మంత్రి
- మచ్చలేని నాయకుడిగా వివేక్ వెంకటస్వామికి పేరు
- మంత్రి పదవి రావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో సంబురాలు
- చెన్నూరుకు మరోసారి కలిసొచ్చిన అవకాశం
- ఉమ్మడి జిల్లా పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం
- తిరుపతితో మొక్కులు చెల్లించుకున్న అభిమానులు
- 15 ఏళ్ల జర్నీ తర్వాత మంత్రి పదవి : వివేక్
- మంత్రి వివేక్ వెంకటస్వామి ఇంటి దగ్గర సందడి
- కార్యకర్తలతో డాన్స్ చేసిన ఎంపీ వంశీ కృష్ణ



### కాకా పేరు నిలబెడతా..


నాకు మంత్రిగా అవకాశం ఇచ్చినందుకు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్, సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు. ప్రజలకు సేవ చేయడానికి ఇది గొప్ప అవకాశంగా భావిస్తున్నాను. ఏ శాఖ ఇచ్చినా బాధ్యతతో పని చేస్తాను. కాకా వెంకటస్వామి పేరు నిలబెడతాను. కాకా కుటుంబం అంటే ప్రజాసేవకు మారుపేరు. కాకా ట్రస్ట్ ద్వారా విద్యాసంస్థలు ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాలకు విద్య అందిస్తున్నాం. స్కూళ్లలో మౌలిక వసతులు, గ్రామాల్లో తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నాం. నా తండ్రి, కేంద్ర మాజీ మంత్రి కాకా వెంకటస్వామి స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి వచ్చాను. తెలంగాణ కోసం అప్పటి సహచర ఎంపీలతో కలిసి పార్లమెంట్లో పోరాడాను. తెలంగాణ ఉద్యమంలో, పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొన్నాను. నిరంకుశ పాలనపై పోరాడాను.

**- మంత్రి వివేక్ వెంకటస్వామి**

### తండ్రి చూపిన సేవా మార్గంలో వివేక్

- 2006-07 కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) ఏపీ చాప్టర్‌కు చైర్మన్ పనిచేశారు.
- మాన్యుఫ్యాక్చరింగ్ అసోసియేషన్ చైర్మన్, విశాక గ్రూప్ ఆఫ్ కంపెనీస్ వైస్ చైర్మన్ తండ్రి కాకా వెంకటస్వామి వారసుడిగా 2009లో రాజకీయాల్లోకి వచ్చి పెద్దపల్లి లోక్‌సభ స్థానం నుంచి ఎంపీగా గెలిచారు. అదే సమయంలో తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు.
- ఢిల్లీ కేంద్రంగా సహచర తెలంగాణ ఎంపీలతో కలిసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. ఆర్థికంగా దెబ్బ తీయడానికి తనకు సంబంధించిన విశాక ఇండస్ట్రీపై అధికారులతో అప్పటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి దాడులు చేయించినా వెనకడుగు వేయలేదు. మరింత చురుగ్గా ఉద్యమంలో పాల్గొంటూ ధర్నాలు, రైల్ రోకోలు చేశారు. మూడు రోజుల్లో బిడ్డ పెండ్లి పెట్టుకుని కూడా ఉద్యమంలో పాల్గొని అరెస్టయ్యారు.
- అదే సమయంలో వీ6 చానల్‌ను ప్రారంభించి తెలంగాణ ఉద్యమాన్ని జనంలోకితీ సుకెళ్లారు. 2018లో వెలుగు దిన పత్రికను స్థాపించారు.
- తెలంగాణ కోసం ఆత్మహత్య చేసుకున్న అమరుల కుటుంబాలకు అండగా నిలుస్తూ రూ.లక్ష చొప్పున ఆర్థికసాయం అందించారు.
- తెలంగాణ ఏర్పడిన తొలినాళ్లలో కేబినెట్ హోదాలో ప్రభుత్వ అధికార ప్రతినిధిగా కొద్ది కాలం పనిచేశారు.
- 2017లో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ఎన్నికై, తెలంగాణ వ్యాప్తంగా కాకా వెంకటస్వామి పేరుతో క్రికెట్ టోర్న మెంట్లు నిర్వహించి ఔత్సాహిక క్రీడాకారులను ప్రోత్సాహించారు.
- 2023 అసెంబ్లీ ఎన్నికల్లో చెన్నూరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించారు. ఎమ్మెల్యేగా గెలిచిన 15 రోజుల్లోనే సింగరేణి కాంట్రాక్టు ఉద్యోగాల్లో స్థానికులకు అవకాశం కల్పించేలా సీఎం రేవంత్ రెడ్డిని ఒప్పించి జీవో జారీ చేయించారు.
- విశాక చారిటబుల్ ట్రస్టు ద్వారా పెద్దపల్లి లోక్ సభ స్థానం పరిధిలో సామాజిక కార్యక్రమాలకు సుమారు వంద కోట్ల వరకు ఖర్చు చేశారు. స్కూల్ బిల్డింగ్స్, బస్ స్టాప్‌ల నిర్మాణం, బోర్వెల్స్, టీచర్ల నియామకం, ప్రభుత్వ స్కూళ్లకు ఫర్నిచర్ అందజేశారు.
- హైదరాబాద్‌లో అంబేద్కర్ ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా కాలేజీలను నడుపుతూ ఐదు వేల మంది పేద విద్యార్థులకు ఉచిత విద్యబోధన అందిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైద్యప రమైన సేవలు కూడా అందిస్తున్నారు.
- దళితుల హక్కులు, డిమాండ్ల సాధన, సమానత్వం కోసం మాలల సింహా గర్జన సభ నిర్వహించారు.









## 'ఎస్ఎస్ఎంబీ29'లో మాధవన్?


కథానాయకుడు మహేశ్‌బాబు.. దర్శకుడు రాజమౌళి కలయికలో రూపొందుతున్న 'ఎస్ఎస్ఎంబీ29' (వర్కింగ్ టైటిల్) చిత్రం చకచకా చిత్రీకరణ పూర్తి చేసుకుంటోంది. ఇందులో ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్నప్పటికీ.. ఇంతవరకు వాళ్ల పాత్రలకు సంబంధించి ఏ అధికారిక ప్రకటన వెలువడలేదు. కాగా, ఇప్పడీ సినిమాలో ప్రముఖ నటుడు ఆర్.మాధవన్ భాగం కానున్నట్లు సమాచారం అందుతోంది. దీంట్లోని ఓ కీలక పాత్ర కోసం చిత్ర బృందం ఆయన్ని సంప్రదించినట్లు తెలిసింది. త్వరలోనే ఆయన సెట్స్‌లోకి అడుగు పెట్టనున్నట్లు ప్రచారం సాగుతోంది. ఇది అటవీ నేపథ్యంలో సాగే ప్రపంచాన్ని చుట్టేసే సాహసికుడి కథగా రూపొందుతున్నట్లు వార్తలొస్తున్నాయి. దీన్ని భారీ బడ్జెట్‌తో నిర్మాత కె.ఎల్ నారాయణ నిర్మిస్తున్నారు.

## అల్లు అర్జున్‌తో దీపిక



కథానాయకుడు అల్లు అర్జున్.. దర్శకుడు అట్లీ కలయికలో రూపొందనున్న బహుభాషా చిత్రం నుంచి కొత్త కబురు వినిపించింది. అందరూ అనుకున్నట్లుగానే బాలీవుడ్ నటి దీపికా పదుకొణె ఈ సినిమాలో భాగమైంది. ఈ విషయాన్ని చిత్ర బృందం అధికారికంగా ప్రకటిస్తూ ఓ గ్లింప్స్‌ని పంచుకుంది. అందులో కనిపించిన సన్నివేశాల్ని బట్టి.. దీపికా ఈ చిత్రంలో శక్తిమంతమైన యోధురాలిగా యాక్షన్ పాత్రలో కనిపించనున్నట్లు అర్థమవుతోంది. తన లుక్, గెటప్ కూడా మునుపెన్నడూ చూడని విధంగా విభిన్నంగా ఉండనున్నట్లు తెలుస్తోంది.ఈ సందర్భంగా దర్శకుడు అట్లీ మాట్లాడుతూ.. "అల్లు అర్జున్, దీపికా పదుకొణెతో కలిసి పని చేయడం ఓ దర్శకుడిగా కల నెరవేరినట్లయింది. మన సంస్కృతికి అద్దం పట్టే కథతో గ్లోబల్ ప్రేక్షకుల్ని కూడా మెప్పించేలా దీన్ని రూపొందించనున్నాం. ఇది కచ్చితంగా మర్చిపోలేని గొప్ప సినిమాటిక్ అనుభూతిని అందించే చిత్రమవుతుంది" అన్నారు. "ఇది హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాలు, రోమాలు నిక్కబొడిచే యాక్షన్ సన్నివేశాలు, గ్రాండ్ విజువల్స్‌తో ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రేక్షకులకు ఓ ఐకానిక్ సినిమాగా నిలుస్తుంది. అలాగే భారతీయ సినీ చరిత్రలో ఓ మైలురాయిలా నిలవనుంది. ఈ ఏడాది చివర్లో చిత్రీకరణ ప్రారంభం కానుంది" అని ఈ చిత్ర నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ తెలిపింది. ఇది సమాంతర ప్రపంచం, పునర్జన్మల కాన్సెప్ట్‌తో ముడిపడి ఉండే సైన్స్ ఫిక్షన్ సినిమాగా రూపొందుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇందులో దీపికతో పాటు మరో ఇద్దరు నాయికలు నటించే అవకాశముంది. ఆ పాత్రల కోసం జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్‌ల పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలిసింది. త్వరలోనే దీనిపైనా స్పష్టత వచ్చే అవకాశముంది.

### ఓటీటీలోకే కమల్ హాసన్
## 'ఇండియన్ 3'?



స్టార్ దర్శకుడు శంకర్, కమల్ హాసన్ కాంబినేషన్‌లో వచ్చిన 'ఇండియన్ 2' సినిమా ఎంతటి డిజాస్టర్‌గా మిగిలిందో అందరికీ తెలిసిందే. భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం థియేటర్ వద్ద దారుణమైన టాక్‌ను అందుకుంది. ఈ సినిమా పట్టాలెక్కి 3 ఏళ్ల తర్వాత ప్రేక్షకుల ముందుకు వచ్చింది. టీజర్, ట్రైలర్, సాంగ్స్‌తో భారీ అంచనాలను అందుకుంది. కానీ బొమ్మ పడేసరికి మాత్రం అందరి అంచనాలను తలకిందులు చేసింది. ఇక ఈ దెబ్బ నుంచి కోలుకోకముందే శంకర్ దర్శకత్వం వహించిన మరో సినిమా 'గేమ్ ఛేంజర్' కూడా ప్రేక్షకులను అలరించలేక సత్తకిల్లపడింది. ఈ మూవీ కూడా ప్రారంభమైన 3 ఏళ్ల తర్వాత థియేటర్లలోకి వచ్చింది. ఆర్ఆర్ఆర్ తర్వాత రామ్ చరణ్ నటించిన మొదటి సినిమా ఇదే కావడంతో అందరిలోనూ మంచి రెస్పాన్స్ ఉండేది. కానీ ఇది కూడా తెరపై బొమ్మ పడిన తర్వాత దారుణమైన టాక్‌ను చవిచూసింది. డైరెక్ట్ ఓటీటీలోకేరెండు సినిమాల్లోనూ దర్శకుడు శంకర్ స్టోరీ పాత చింతకాయపచ్చడిలా ఉందని నెట్టింట ట్రోల్స్ కూడా ఆ మధ్య వైరల్ అయ్యాయి. దీంతో అందరిలోనూ శంకర్‌పై నమ్మకం పూర్తిగా దెబ్బతీసింది. ఇక ఇలాంటి పరిస్థితుల్లో శంకర్ 'ఇండియన్ 3' రిలీజ్‌పై అందరిలోనూ డౌన్ నెలకొంది. 'ఇండియన్ 2' ఘోర పరాజయంతో పార్ట్ 3 రిలీజ్ విషయంలో మేకర్స్ కాస్త వెనకడుగు వేస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా సినీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం.. 'ఇండియన్ 3' సినిమా థియేటర్లలో రిలీజ్ అయ్యే ఛాన్స్ చాలా తక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి బదులుగా ఓటీటీలో నేరుగా స్ట్రీమింగ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఇందు కోసం ఒక ఓటీటీ సంస్థకు అమ్మేందుకు ఆలోచిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. చూడాలి మరి చివరికి ఏం జరుగుతుందో.

## తెలుసు కదా' రాశి ఖన్నాకు...!

ఊహలు గుసగుసలాడే సినిమాతో దశాబ్ద కాలం క్రితం హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన ముద్దుగుమ్మ రాశి ఖన్నా. ఆ సినిమా నటిగా రాశి ఖన్నాకు మంచి గుర్తింపును తెచ్చి పెట్టింది. ఆ సినిమా కమర్షియల్‌గా కూడా మంచి ఫలితాన్ని సొంతం చేసుకుంది. అందుకే రాశి ఖన్నా చాలా సినిమా ఆఫర్లను సొంతం చేసుకుంది. టాలీవుడ్‌లో ఒకానొక సమయంలో యంగ్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా నిలిచింది. టాలీవుడ్ టైర్ 2 హీరోల్లో చాలా మందికి జోడీగా నటించడం ద్వారా నాలుగు... ఐదేళ్ల పాటు బిజీ బిజీగా సినిమాల్లో నటించింది. ఒకానొక సమయంలో ఈమె ఏడాదికి నాలుగు అయిదు సినిమాల్లో కనిపించింది. టాలీవుడ్‌లో 'థాంక్యూ' సినిమా తర్వాత రాశి ఖన్నా ఎట్టకేలకు 'తెలుసు కదా' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. సిద్దు జొన్నలగడ్డ హీరోగా నీరజ కోన దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాను అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. చాలా కాలం క్రితమే రావాల్సిన ఈ తెలుసు కదా సినిమా కొన్ని కారణాల వల్ల వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు విడుదలకు సంబంధించిన ప్రకటన వచ్చింది. అంతే కాకుండా ఈ సినిమా జోనర్ ఏంటి... ఎలాంటి కంటెంట్ ఈ సినిమాలో ఉండబోతుంది అనే విషయాన్ని తెలియజేస్తూ సరదాగా ఒక వీడియోను సోషల్ మీడియా ద్వారా విడుదల చేశారు. ఇద్దరు హీరోయిన్స్ ఈ సినిమాలో కనిపించబోతున్నారు. సిద్దు జొన్నలగడ్డకు జోడీగా రాశి ఖన్నాతో పాటు కేజీఎఫ్ ముద్దుగుమ్మ శ్రీనిధి శెట్టి సైతం హీరోయిన్‌గా నటించింది. వీరిద్దరి కాంబోలో ఉండే సీన్స్ వినోదాత్మకంగా ఉంటాయని ఇటీవల విడుదల అయిన ప్రమోషన్ వీడియోను చూస్తే అనిపిస్తుంది.




(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా నుంచి ఇప్పటి వరకు 20 మంది రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం సంపాదించగా.. 21వ మంత్రిగా వివేక్ వెంకటస్వామి ప్రమాణస్వీకారం చేశారు. చెన్నూరు స్థానం నుంచి మంత్రి పదవి చేపట్టిన నాలుగో మంత్రి ఆయన. గతంలో కోదాటి రాజమల్లు, బోడ జనార్ధన్, గడ్డం వినోద్ మంత్రి పదవులు చేపట్టారు. రాజమల్లు తొలి కాంగ్రెస్ మంత్రి కాగా వినోద్ (2004-09) రెండో మంత్రి. ఇప్పుడు ఆయన సోదరుడు వివేక్ మూడో మంత్రి అయ్యారు. జిల్లాల పునర్విభజన అనంతరం మంచిర్యాల జిల్లాలో తొలి మంత్రిగా అవకాశం దక్కించుకున్నారు. దీంతో కాకా కుటుంబం నుంచి వివేక్ మూడో మంత్రి అయ్యారు. వివిధ సమీకరణాలు, రాజకీయాల పరిణామాల నేపథ్యంలో ఎట్టకేలకు ఏడాదిరన్న కాలం తర్వాత ఆయనకు మంత్రి పదవి దక్కింది. ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి కొట్లాడే నేతగా గుర్తింపు తెచ్చుకున్నారు. రాజకీయంగా, ఆర్థికంగా బలమైన స్థాయిలో ఉన్నప్పటికీ సామాన్య కార్యకర్తలతో ఆయన కలిసి పోతారనే పేరుంది. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజక వర్గంలో వందకోట్ల ఫండ్స్‌తో అభివృద్ధి పనులు చేపట్టారు. మంత్రిగా ఛాన్స్ రావడంతో తమ నియోజక వర్గం మరింత అభివృద్ధి చెందుతుందని చెన్నూరు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సమస్యల పరిష్కారంపై సింగరేణి కార్మికుల ఆశలు సింగరేణి కార్మికులతో కాకా వెంకటస్వామి కుటుంబానికి విడదీయరాని బంధం ఉంది. 1990లో ఎంపీగా ఉన్న కాకా వెంకటస్వామి ఎన్టీపీసీతో మాట్లాడి రూ.450 కోట్ల రుణాన్ని సింగరేణికి ఇప్పించారు. దీంతో సింగరేణి 1999 నాటికి లాభాల్లోకి వచ్చింది. వెంకటస్వామి చొరవతో సంస్థ మను గడతో పాటు లక్షా 20 వేల మంది ఉద్యోగాలను కాపాడారు. 1995లో బొగ్గుగని కార్మికులకు ప్రత్యేకంగా పెన్షన్ స్కీం అమలు చేయించారు. మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద 2006లో సింగరేణి ఆధ్వర్యంలో 1200 మెగావాట్ల పవర్ ప్లాంట్ ను నెలకొల్పేలా కాకా వెంకటస్వామి, అప్పటి మంత్రి గడ్డం వినోద్, పెద్దపల్లి ఎంపీ వివేక్ వెంకటస్వామి చొరవ చూపారు. 2009లో గోదావరిఖని ప్రాంతంలో 17వేల మందికి సింగరేణి స్థలాల్లో ఇండ్ల పట్టాలు ఇప్పించి కార్మికుల అభిమానాన్ని చూరగొన్నారు. తండ్రి వారసత్వంగా రాజకీ యాల్లో వచ్చిన వివేక్ వెంకటస్వామి సింగరేణీయుల ప్రయో జనాలను కాపాడేందుకు కృషి చేస్తునారు. పెద్దపల్లి ఎంపీగా కొనసాగిన కాలంలో పెద్దపల్లి, మంచిర్యాల, బెల్లంపల్లి మీదుగా కొత్త ఎక్స్ప్రెస్ రైలును వేయించారు. పలు రైళ్లలకు పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల, రవీంద్రఖని, మందమర్రి, బెల్లంపల్లి రైల్వే స్టేషన్లలో హాల్టింగ్ కల్పించారు. క్యాత నపల్లి, రామగుండంలో రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిలను మంజూరు చేయించి, రామగుండం ఎరువుల కార్మాగారం రీ ఓపెన్ చేయించారు. చెన్నూరు ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే సింగ రేణిలో కాంట్రాక్ట్ పనులన్నీ 80శాతం స్థానికులకే ఇవ్వాలని సీఎంను ఒప్పించి సర్క్యులర్ జారీ చేయించారు. కోల్బెల్ట్ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు మందమ ర్రిలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయించారు. జైపూర్ పవర్ ప్లాంట్ లో 800 మెగావాట్ల మూడో యూనిట్ ఏర్పాటుకు ప్రభుత్వాన్ని ఒప్పించారు. సింగరేణి ఆఫీసర్ల పీఆర్పీ సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభు త్వం ఇలా సింగరేణి కార్మిక రంగ సమస్యల పరిష్కారం, డిమాండ్ల సాధన కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో సింగరేణి కార్మికవర్గం ఆయనపై భారీ ఆశలు పెట్టుకుంది.

### వీటిపై దృష్టి సారించాలి

- పది నియోజకవర్గాల్లో కాంగ్రెస్ శ్రేణులతో సమన్వయం చేసుకోవడం.
- సొంత జిల్లా అయిన మంచిర్యాల సహా ఆదిలాబాద్, కుమురంభీం, నిర్మల్‌లో పార్టీని వచ్చే స్థానిక సంస్థలకు సిద్ధం చేయడం.
- ఉమ్మడి జిల్లా అధికారులకు ప్రగతి పనులపై దిశానిర్దేశం చేయడం.
- సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు పారదర్శకంగా అందేలా చూడటం
- చనాఖా-కోర్ట, ప్రాణహిత- చేవెళ్ల, అడ, గడ్డెన్నవాగు ప్రాజెక్టులు సహా చిన్న నీటి పథకాలు సఫలీకృతమయ్యేలా చర్యలు చేపట్టడం
- అభివృద్ధి పనులను అన్ని నియోజకవర్గాలకు ప్రాధాన్యం ఉండేలాచూడటం ప్రస్తుతం వివేక్ చేపట్టాల్సిన తక్షణ కర్తవ్యాలు.



### ఇదీ వివేక్ నేపథ్యం..

**పూర్తి పేరు :** డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి
**పుట్టిన తేదీ:** 30 నవంబర్ 1957
**తల్లిదండ్రులు:** కేంద్ర మాజీ మంత్రి కాకా వెంకటస్వామి, కళావతి సామాజిక
**వర్గం:** ఎస్సీ (మాల)
**చదువు :** బేగంపేటలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, ఎంబీబీఎస్ (ఓయూ)
**భార్య:** సరోజ **పిల్లలు:** వృత్తిక, వంశీ కృష్ణ, వెంకట్, వైష్ణవి.

మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మంత్రి వివేక్‌కు పలువురు మంత్రులతో పాటు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పలువురు ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## పొచ్చెరకు 'మైలారపు' పార్థివ దేహం

- ఆదివారం స్వగ్రామం పొచ్చెరకు అంబులెన్స్‌లో తీసుకువచ్చిన బలగాలు
- 200ల మంది ఎస్కార్ట్‌తో తరలింపు
- అడెల్లు 30 ఏళ్ల తర్వాత శవమై ఇంటికి చేరడంతో మిన్నంటిన రోదనలు
- కన్నీటి పర్యంతమైన గ్రామస్తులు
- పార్థివదేహంపై ఎరుపు వస్త్రం కప్పి భాస్కర్ అమర్ రహే అంటే నినాదాలు
- నేడు స్వగ్రామంలో అంత్యక్రియలు..





(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

మావోయిస్ట్ రాష్ట్ర కమిటీ సభ్యుడు మైలారపు అడెల్లు అలియాస్ భాస్కర్ మృతదేహం ఆదివారం పొచ్చెర గ్రామానికి చేరుకుంది. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో పోస్టుమార్టం అనంతరం కుటుంబీకులకు అప్పగించారు. ప్రత్యేక అంబులెన్స్‌లో స్వగ్రామానికి తీసుకువచ్చారు. యువకుడిగా దళంలోకి వెళ్లిన అడెల్లు 30 ఏళ్ల తర్వాత శవమై ఇంటికి చేరడంతో వారి రోదనలు మిన్నంటాయి. రెండు రోజులుగా ఎదురుచూసిన వారంతా మృతదేహం కనిపించడంతో కన్నీటిపర్యంతమయ్యారు. గ్రామస్తులు ఎరుపు వస్త్రంను పార్థివదేహంపై కప్పి భాస్కర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. సోమవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లుకు కుటుంబ సభ్యులు తెలిపారు. అభిమానులు, పౌరహక్కుల సంఘం నేతలు భారీగా వచ్చే తరలివచ్చే అవకాశం ఉంది. కాగా, అక్కడి అదివాసీలు మృతదేహాన్ని తమకు అప్పగించాలని కోరారు. తామే దహన సంస్కారాలు నిర్వహిస్తామని పేర్కొనగా అక్కడి పోలీసులు దాదాపు 200 ఎస్కార్ట్‌లతో అంబులెన్స్‌లో అడెల్లు మృతదేహాన్ని తెలంగాణ బార్డర్ వరకు పంపించారు.



## పీఎస్సార్‌ను కలిసిన మీనాక్షి నటరాజన్



(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

మంత్రి పదవి ఆశించి భంగపడిన మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావును ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఏఐసీసీ రాష్ట్ర ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌లు కలిశారు. ప్రేంసాగర్ రావుకు కాకుండా చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి ఇవ్వడంతో వారిద్దరూ ఆయనను కలిసి బుజ్జగింపు యత్నాలు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. కాగా, మొదటి నుంచి పార్టీని ఉమ్మడి జిల్లాలో కాపాడు కుంటూ వచ్చిన ప్రేంసాగర్ రావుకు మంత్రి పదవి వస్తుందనే అంతా భావించారు. తీరా రాకపోవడంతో ఆయన వర్గీయుల్లో నైరాశ్యం నెలకొంది.

### ప్రేమ్‌సాగర్ రావు వర్గీయుల్లో నిరాశ...

ఆదివారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి చెన్నూరు ఎమ్మెల్యే, కార్మిక నేత, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దివంగత కాక వెంకట స్వామి తనయుడు గడ్డం వివేక్ వెంకటస్వామికి అవకాశం దక్కింది. రాజకీయాల్లో చేరిన తర్వాత ఆయన తొలిసారిగా మంత్రిగా నియమితులయ్యారు. తండ్రి బాటలో రాజకీయాల్లోకి వచ్చిన వివేక్ వెంకటస్వామి తొలిసారి 2009లో పెద్దపల్లి నుండి పార్లమెంటు సభ్యుడిగా విజయం సాధించారు. ఆ తర్వాత ఆయన బీఆర్ఎస్ పార్టీలో చేరి ప్రభుత్వ సలహాదారుగా పనిచేశారు. కొంతకాలం భారతీయ జనతా పార్టీలోకి వెళ్లి అక్కడ ఇమడ లేక 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు అప్పుడే ఆయనకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మంత్రి పదవి హామీ ఇచ్చినట్లు చెబుతున్నారు. పార్టీలో నెలకొన్న సమస్యల నేపథ్యంలో సుదీర్ఘ కసరత్తు అనంతరం కాంగ్రెస్ అధిష్టానం వివేక్ వెంకటస్వామికి మంత్రిగా అవకాశం ఇచ్చింది. ప్రముఖ పారిశ్రామిక వేత్తగా పేరున్న వృత్తిరీత్యా వైద్యుడు. విశాఖ చారిటబుల్ ట్రస్ట్ పేరుతో సింగరేణి ప్రాంతంలో ఆయన పలు సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఆయన తనయుడు గడ్డం వంశీకృష్ణ పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగుతున్నారు. కాగా సోదరుడు వినోద్ బెల్లంపల్లి ఎమ్మెల్యేగా ఉన్నారు. వివేక్‌కు మంత్రి పదవిదక్కడంతో చెన్నూరు నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. మంత్రి పదవిని ఆశించిన ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావుకు అవకాశం దక్కలేదు దీంతో ఆయన వర్గీయుల్లో నిరాశ నెలకొంది.

### మూడో విడతపై పీఎస్సార్ ఆశలు...

వాస్తవానికి జిల్లా నుంచి ఎన్నికైన ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వివేకానంద, ప్రేంసాగర్‌రావు, వినోద్‌లు మంత్రి పదవిపై మొదటి నుంచీ ఆశలు పెట్టుకు న్నారు. ఏడాదిన్నరగా మంత్రి పదవి కోసం ఎవరి ప్రయత్నాలు వారు చేస్తూనే ఉన్నారు. రెండో విడుత మంత్రివర్గ విస్తరణ జరుగబోతుందంటూ ప్రచారం జరిగినప్పుడల్లా జిల్లా నుంచి మంత్రి పదవి ఎవరికి ద క్కుతుందోనన్న చర్చ ప్రజల్లోనూ హాట్ టాపిక్‌గా మా రేది. కొంతకాలంగా వివేక్, ప్రేంసాగర్‌రావు మధ్యనే పో టీ అన్న ప్రచారం ఊపందుకుంది. వివేక్ వైపే ఢిల్లీ పెద్దలు మొగ్గు చూపుతున్నారనే ప్రచారం జరుగగా, ప్రేం సాగర్‌రావు కూడా గట్టి ప్రయత్నమే చేస్తున్నారనే వాద నలూ వినిపించాయి. చివరికి ఏఐసీసీ పెద్దలు చెన్నూ రు ఎమ్మెల్యే వివేకానందకే పట్టం కట్టగా, మూడో విడుత మంత్రివర్గ విస్తరణలో తనకు తప్పకుండా చో టు లభిస్తుందన్న గట్టి నమ్మకంతో ప్రేంసాగర్‌రావు ఉన్నారు. రేవంత్ ప్రభుత్వంలో మొత్తం ఆరు మంత్రి స్థా నాలు ఖాళీగా ఉండగా, ప్రస్తుతం మూడు భర్తీ చేశా రు. మరో ముగ్గురిని భర్తీ చేయాల్సి ఉండగా, వెల్మ సా మాజిక వర్గంలో తనకు అవకాశం వస్తుందనే భావన లో పీఎస్సార్ ఉన్నారు. కాగా బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా నిర్జీవ స్థితికి చేరుకోగా, ఉమ్మడి జిల్లాలో మాత్రం సజీవంగా ఉండటానికి ప్రేం సాగర్‌రావు కారణమని ప్రజలు బలంగా నమ్ముతారు. 10 సంవత్స రాలుగా ఎలాంటి ముఖ్యమైన పదవులు లేకపోయినా ప్రేంసాగర్‌రావు పార్టీని నడిపిస్తూ వచ్చారు.